కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 25 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 18, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పోలీసుల ట్రాప్‌లో
# నక్సలైట్ హిడ్మా?



కర్రెగుట్ట ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ హిడ్మాను భద్రతా బలగాలు ట్రాప్ చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం నుంచి ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతంలో నక్సల్స్ ఏరివేత జరుగుతోంది. ఈ క్రమంలో హిడ్మాను ట్రాప్ చేసిన పోలీసులు అతడిని సజీవంగా పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరువైపులా జరిగిన భీకర దాడుల్లో ఆరుగురు నక్సల్స్ మృతిచెందారు. హిడ్మా ఆచూకీపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




## పాక్ హైకమిషన్‌లో
# సంబరాలు?

కేక్ కట్ చేసుకున్న వీడియోపై దేశవ్యాప్తంగా నిరసనలు

2

## రాష్ట్రపతి ముందుకు
# రెడ్ ఫైల్



### తారాస్థాయికి చేరిన భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు



**రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి**

**సర్వ సైన్యాధ్యక్షుడైన రాష్ట్రపతిని కలవడం చర్చనీయాంశంగా మారింది**

**పహల్గాం దాడి ఘటనపై చర్చ**

**రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్ భేటీ**

**జీ 20 దేశాలు ఎంపిక చేసిన రాయబారులతో భారత్ చర్చలు**

న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నిఘా న్యూస్): కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగ బోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏద్కెనా సైనిక చర్య ఉంటుందా, మరేద్కెనా చర్య తీసుకుంటారా అని అంతా ఎదురు చూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26 మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత ..మిగతా 2లో



## పాక్ సైన్యం
# సర్వ సన్నద్ధం

**భారత్‌తో పాకిస్తాన్ తెగతెంపులు**

**ఎలాంటి పరిస్థితిన్కెనా ఎదుర్కొంటాం**

ఇస్లామాబాద్,ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): భారత్‌తో పూర్తిగా తెగదెంపులు చేసుకుంటున్నట్టు పాకిస్తాన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీ ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఇండియాకు స్పష్టంగా చెప్పినా తమ దేశంపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిపింది. తాము కూడా అంతే ధీటు-గా ..మిగతా 2లో



## నేడు హైటెక్స్‌లో...
# భారత్ సమ్మిట్

**100కు పైగా దేశాల నుంచి 450 మంది ప్రతినిధుల హాజరు**

**100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీల రాక**

**ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025**

హైదరాబాద్ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో ..మిగతా 2లో

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

**డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు**

**అవినీతి మితి మీరిపోయింది**

**విశాఖలో భూముల పందేరం**

**తెగువ చూపిన వైఎస్సార్ కార్యకర్తలకు సెల్యూట్**

**బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు**

**ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు**

2




## నేడు దేశవ్యాప్తంగా...
# కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

**కాశ్మీర్ ఘటనను**

**తీవ్రంగా ఖండించిన సీడబ్ల్యూసీ**

న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నిఘా న్యూస్): పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని ..మిగతా 2లో

# ఎవ్వరినీ వదల బోం



**ఊహించిన దానికంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయి**

**ప్రపంచ దేశాలకు అర్థమయ్యేలా మోడీ హెచ్చరిక**

పాట్నా ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): కాశ్మీర్‌లో నర మేథం సృష్టించిన ముష్కరులను, వారికి అండగా నిలిచిన వారిని వదిలి పెట్టబోమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ హెచ్చరిక అర్థం అయ్యేలా ఇంగ్లీష్‌లో కూడా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, ..మిగతా 2లో

## కేంద్రానికి అఖిలపక్షం
# సంపూర్ణ మద్దతు



**భవిష్యత్తులో మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి**

**హాజరైన రాహుల్ గాంధీ, అసదుద్దీన్ ఓవైసీ**

2



## కర్రెగుట్ట ఎన్‌కౌంటర్‌లో
# ఐదుగురి మృతి

ములుగు ఏప్రిల్ 24(నిఘా న్యూస్): ములుగు జిల్లాలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరో సారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2,500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రెగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు ..మిగతా 2లో

## సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను
# టెస్ట్ చేసిన భారత్

**లక్ష్యాన్ని ఛేదించిన వీడియో విడుదల**



ముంబై ఏప్రిల్ 24(నిఘా న్యూస్): భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలి సారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు- వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ ..మిగతా 2లో

# ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరి వేయాలి



**అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు**

**మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు**

నెల్లూరు ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి ఎం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం, మానవ్తంవ లేదన్నారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్ ..మిగతా 2లో




## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లోనూ...
# మానవీయ కోణం

**రెండు రోజుల వర్క్‌షాపులో సీఎం చంద్రబాబు**

అమరావతి ఏప్రిల్ 24(నిఘా న్యూస్): మానవీయకోణంలో పాలనలో ఏఐ వినియోగించడం ముఖ్యం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. సచివాలయంలో రెండు రోజులపాటు- జరగనున్న ఏఐ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైనా ఉన్నతాధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ వర్క్‌షాప్‌నకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీశాఖ మాజీ సెక్రెటరీ చంద్రశేఖర్ సహా పలువురు నిపుణులు హాజరయ్యారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన -టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పౌర సేవల్లో టె-క్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, ఫలితాలను పరిశీలించారు. ఏయే విభాగాల్లో ఎలాంటి సాంకేతికత వాడొచ్చు. ప్రస్తుత సమాచారం ..మిగతా 2లో



## నేడు హైటెక్స్‌లో...
# భారత్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి...

50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు. దీంతో ఈ సదస్సుపై సర్వాత్రా ఆసక్తి నెలకొంది. 100కు పైగా దేశాల నుంచి 400 మందికి పైగా రాజకీయ, ఆర్థిక ,సామాజిక స్థితిగతులలో నిష్ణాతులైన వారు సమ్మిట్ కు హాజరవుతారని సమాచారం. రాజకీయ పార్టీలకు చెందిన అంతర్జాతీయ ప్రముఖులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు సమాచారం. ఈ సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం అంశాలపై ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ చర్చలు ఉంటాయి. ఏప్రిల్ 25 తేదీన హైదరాబాద్ డిక్లరేషన్‌ను ఆవిష్కరించ నున్నారు.

# పాక్ సైన్యం సర్వ సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి...

సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నట్టు- ప్రకటించింది. ఎలాంటి పరిస్థితికైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉందని తెలిపింది. తక్షణం సైన్యానికి సెలవులు రద్దు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. వాఘాబార్డర్ మూసి వేస్తున్నట్టు తెలిపారు. వాణిజ్యపరమైన ఎగుమతులు, దిగుమతులు ఈ రెండు దేశాల మధ్య ఇకపై ఉ ండబోవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ లో ఉంటు-న్న భారతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని సూచించింది.యాత్రికులు, టూరిస్ట్ వీసాలపై వచ్చిన వారు వెంటనే వెళ్లి పోవాలని తెలిపింది. సింధూ నదిలో నీటి వాటాపై తాము ఐక్యరాజ్య సమితిలో సవాలు చేస్తామని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పక్షాన ఐదుగురు సభ్యులతో కమిటీ- వేయనున్నట్టు- తెలిపింది. అంతర్జాతీయ కోర్టులో ఎదుర్కోవాలని నిర్ణయించింది. బీఎల్ఏ ఉగ్రవాద సంస్థ కీలక నాయకులు భారత్ లోనే ఉన్నారని, కానీ ఎక్కడ ఉగ్రదాడి జరిగినా పాకిస్తాన్ ను నిందించడం ఫ్యాషన్ అయిపోయిందని ఫైర్ అయ్యింది. బీఎల్ఏ ఉగ్రవాదులు తమ వారిపై దాడి చేశారని తెలిపింది. ఉగ్రవాదులు భారత్ భూభాగంలో ఉండటం వల్ల తాము ఏమీ చేయలేకపోతున్నామని కమిటీ తెలిపింది.

# ఎవ్వరినీ వదల బోం

మొదటి పేజీ తరువాయి...

నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు- తెలుస్తోంది. ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉ గ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉ గ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కేవలం ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసేందుకే మోడీ ఆంగ్లలో ప్రసంగించినట్లు అర్థం అవుతోంది.

## నేడు దేశవ్యాప్తంగా...
# కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

మొదటి పేజీ తరువాయి...

పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు- చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉ గ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విష యంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయ న.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుం డటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

# రాష్ట్రపతి ముందుకు రెడ్ ఫైల్

మొదటి పేజీ తరువాయి...

తీవ్రంగా పరిగణించిన కేంద్రం, పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్న ట్లు- తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి 20 దేశాల, ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# కేంద్రానికి అఖిలపక్షం సంపూర్ణ మద్దతు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించారు. కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల



అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టీఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.



## కర్రిగుట్ట ఎన్‌కౌంటర్‌లో
# ఐదుగురి మృతి

మొదటి పేజీ తరువాయి...

జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఓవైపు నక్స్లః ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ- సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను
# టెస్ట్ చేసిన భారత్

మొదటి పేజీ తరువాయి...

సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ ను వినియోగించారు. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది. అదే సమయంలో ఐఎన్ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్-ఎస్ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అరేబియా సముద్రంలోకి వచ్చింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలు దీనిని ధ్రువీకరించాయి. ప్రస్తుతం కర్ణాటకలో కార్వార్ పోర్టు సమీపంలో ఇది గస్తీ కాస్తోంది. కాకపోతే కొన్ని వారాల ముందే అనుకొన్న ప్రణాళిక ప్రకారమే దీని మోహరింపు జరిగిందని చెబుతున్నా, పహల్గాం దాడి వేళ ఈ సమాచారం బయటకు రావడం గమనార్హం. ఈ విజయవంతమైన పరీక్ష భారతదేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో మరో ముఖ్యమైన భూమిక పోషిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉ గ్రవాద దాడి తర్వాత ఈ పరీక్ష జరిగింది. పాక్ సైన్యం ఈ మారణ హోమానికి కుట్ర పన్నినట్లు- నివేదికలు అందుతున్న నేపథ్యంలో తాజా టెస్ట్ ఫైర్ పాకిస్తాన్‌కు ఒక వార్నింగ్ గా ట్రీట్ చేస్తున్నారు. అంతేకాదు, ఇవాళ లేదా రేపు పాకిస్తాన్ తన కరాచీ తీరప్రాంతం నుండి, దాని ప్రత్యేక ఆర్థిక మండలంలో, ఉపరితలం నుండి ఉపరితలం వరకు క్షిపణి పరీక్షను నిర్వహించాలని ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో మన టెస్ట్ ఫైర్ జరగడం విశేషం. పరీక్షా ప్రయోగం వీడియోను పంచుకుంటూ, భారత నావికాదళం.. తాజా స్వదేశీ గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఒకా సూరత్ సముద్ర స్కిమ్మింగ్ లక్ష్యాన్ని విజయవంతంగా నిర్వహించిందని, ఇది మన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో మరో మైలురాయిని సూచిస్తుందని పేర్కొంది. ఇప్పటికే దౌత్య విభాగంలో పాక్‌తో సంబంధాలను భారత్ మరింత తగ్గించుకొంది.



## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లోనూ...
# మానవీయ కోణం

మొదటి పేజీ తరువాయి...

ఆధారంగా సేవలను ఎలా విస్తృత పరచవచ్చు అనే అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పాలనలో ఏఐ వినియోగించినా.. మానవీయ కోణం ముఖ్యమని సీఎం అన్నారు. -టె-క్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవలు అందిస్తామన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తు త్వరలో 'డేటా లేక్' ఏర్పాటు చేస్తామన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్క్‌షాప్ రెండు రోజుల పాటు జరగనుంది. టెక్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు..పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాలి.. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు- చేయడంపై దృష్టి పెట్టాం అన్నారు. ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు.. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్న సీఎం చంద్రబాబు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని తెలిపారు.. ఈ సమస్య పరిష్కారా నికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్నారు.

## పాక్ హైకమిషన్‌లో
# సంబరాలు?

### కేక్ కట్ చేసుకున్న వీడియోపై దేశవ్యాప్తంగా నిరసనలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** ఏప్రిల్ 22వ తేదీన పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ప్రతీ భారతీయుడి మనస్సును కలచివేసింది. ఈ దాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడికి దేశమంత కన్నీటిపర్యంతమవుతుంటే ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమీషన్ అధికారులు సంబురాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆ కార్యాలయంలోకి ఓ వ్యక్తి కేకు తీసుకువెళ్లాడు. మీడియా ప్రతినిధులు ఆ కేకు ఎందుకని ప్రశ్నించగా అతను సమాధానం చెప్పకుండా తప్పించుకొని లోపలికి వెళ్లాడు. దీంతో పాక్ అధికారులు ఉగ్రదాడిని సెలబ్రేట్ చేసుకున్నట్లే తెలుస్తోంది. దీనిపై తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ హై కమీషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు.

# ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరి వేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్ నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది, ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహార యాత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు, అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

**డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు.**

**అవినీతి మితి మీరిపోయింది**

**అప్పవిశాఖలో భూముల పందేరం**

**తెగువ చూపిన వైఎస్సార్ కార్యకర్తలకు సెల్యూట్**

**బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు**

**ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు**



**అమరావతి ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యం లేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబు గారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టు షాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు- ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖఫట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు- ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు. లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు-. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్ల రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇవ్వడం, అందులో 8శాతం కమిషన్లుగా తీసుకోవడం. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడని అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు-ఇంకోరోజు ఐపీఎస్ ఆధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదన్నారు. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి విరుచుకుపడిందని, ప్రజలపై భారం పెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో 4 లక్షల పింఛన్లు తీయించారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా దిగజార్చారని జగన్ విమర్శించారు. జగన్ హయాంలో డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేవని గుర్తుచేశారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన జగన్, 'జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానఅని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ప్రజలు మోసాన్ని గుర్తించి ఆయనను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తారని జగన్ హెచ్చరించారు.

# మూడు కోట్ల వ్యయంతో నూతన సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు, ముక్కా రూపానంద రెడ్డి దంపతుల పూజలు

**రైల్వే కోడూరు/చిట్వేల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** చిట్వేల్ మండలం, కె కందులవారిపల్లి గ్రామ పరిధిలో రూ.3 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు గురువారం శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ టిడిపి పార్టీ ఇంచార్జ్, కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఆయన ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఎన్నో దశాబ్దాలుగా గ్రామ ప్రజలు కలలు కంటున్న సబ్ స్టేషన్ శంకుస్థాపనకు అంకురార్పణ చేయడం ద్వారా ముక్కా రూపానంద రెడ్డి ని, అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రజల ఆశలను నెరవేర్చిన ప్రజానాయకులుగా నిలిచారని రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండే వ్యక్తులుగా ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోంది. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా లభించడంతో సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. దీని ద్వారా రైతుల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి ఇది పెద్ద తోడ్పాటు అవుతుందని అన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రతి అవకాశాన్నీ వినియోగించు కుంటున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతుల కల్పన ద్వారా రైతులకు స్థిరమైన సాగు అవకాశాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ద్వారా కె కందులవారిపల్లి సహా చుట్టుపక్కల గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా లభించనుంది. ఇది రైతుల ఆనందానికి కారణమవుతుంది. గ్రామ అభివృద్ధే మనకు ప్రాధాన్యం అని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, విద్యుత్, రోడ్డు, తాగునీరు, సాగు వంటి రంగాల్లో ప్రణాళికా బద్ధంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. కె.కందులవారిపల్లిలో ఏర్పాటు చేయనున్న ఈ సబ్ స్టేషన్ ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు కూడా మెరుగైన విద్యుత్ సేవలు అందనున్నాయి. తమ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.





## వెంకట్ రెడ్డి నగర్‌లో కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

**రామంతాపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** వెంకట్ రెడ్డి నగర్ యాదయ్య హెూటల్ సమీపంలోని నివాసాలకు గత కొన్ని రోజులుగా తాగే మంచినీటిలో డ్రైనేజీ, మురికి నీరు కలుషితమై రావడం వలన చిన్న పిల్లలకి వైరల్ ఇన్ఫెక్షన్‌కు లోనయ్యారు. ఆ ప్రాంతవాసులు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి కలుషిత నీటి సరఫరా కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన అధికారులు మంచినీరు కలుషితమవుతున్న ప్రాంతాన్ని గుర్తించి నూతన పైప్లైన్ వేసి మంచి సరఫరా చేస్తున్నారు. దగ్గరుండి పనులను అరుణ్ పటేల్ పర్యవేక్షించారు. మంచినీరు కలుషితం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టిన జలమండలి అధికారులకు, ఆకారపు అరుణ్ పటేల్‌కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

## అనుమతులు లేకుండా బోర్ వేస్తే సీజ్ చేస్తాం

### ఉప్పల్ ఎమ్మార్వో టీ.వాణి రెడ్డి

### బోర్ వెల్స్ సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు



**ఉప్పల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండల పరిధిలోని తాసిల్దార్ అనుమతి లేకుండా బోర్ వెయ్యొద్దు, అనుమతి లేకుండా వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణిరెడ్డి మండల ప్రజలకు తెలిపారు. గురువారం మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని మల్లాపూర్ లోని వెంకటరమణ కాలనీలో అనుమతి లేకుండా బోరు వేస్తున్న బోర్ వెల్స్ ను ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ పి,సామ్సన్ పాల్,జూనియర్ అసిస్టెంట్ పి,వెంకన్నలు సీజ్ చేశారు.అనంతరం రూ,20వేలు జరిమానా వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు,అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు.

## పర్యాటకులపై దాడికి నిరసనగా బిజెపి నాయకుల ర్యాలీ



**మేడ్చల్, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోనీ ఫల్గమ్ లో పర్యాటకులపైన జరిగిన దాడికి నిరసనగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ర్యాలీ,నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జల్లి శైలజ మాట్లాడుతూ ఈ ఉగ్ర దాడి కేవలం మతం ఆధారంగా హిందువులపైన జరిగింది.ఉగ్రవాదులకు మతం లేదు అని చెప్పుకొనే సెక్యులర్ వాదులు ఈ దాడి కేవలం హిందువుల పైన జరిగింది. హిందువుల పైన జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదులకు తగిన గుణపాఠం భారత ప్రభుత్వం చెపుతుందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కిషన్ రావు,సుధాకర్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, మైసరి రాజు, అవినాష్ చారీ,బొజ్జ రాఘవ రెడ్డి, రతన్ రాథోడ్, సర్వేశ్వర రెడ్డి, పురుషోత్తం, కొండం ఆంజనేయులు, ధాత్రిక లక్ష్మణ్ వంజరి, జకట బాబు రాజు,మహేష్ గౌలికర్, వంశీ రెడ్డి, ఈశ్వర్ కురుమ, గోపు నాగరాజు,విష్ణు గౌడ్ తదితరాలు నిరసన తెలిపారు.

## రజతోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

### గోడ పత్రికను విడుదల చేసిన కామేష్ రెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మీర్పేట్ బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న రజతోత్సవ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్ నుబుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 16 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారని, ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. కేసీఆర్ అంటేనే అభివృద్ధి సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, పార్టీ నాయకులు రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్, జంగయ్య, సుదర్శన్, సుర్వీలత శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య సాయి హాథిరాం, పవన్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాల్ గడి మలక్ పేటలో ఖాళీ బిందెల ప్రదర్శన



**శామీర్ పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామంలో గత ఇరవై ఒక్క రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక పోవడంతో మాలవాడ కాలనీవాసులు గురువారం మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు, మాజీ ఎంపిటిసి కైరా రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఒక్క రోజు కూడా మిషన్ భగీరథ నీళు ళ నిలిపివేయలేదని ప్రతి రోజు మా కాలానికి మిషన్ భగీరథ నీళ్ళు వచ్చేవని మహిళలు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వచ్చే మిషన్ భగీరథ నుండి వచ్చే నీటిని కూడా రోజు వారిగా కాకుండా కనీసం గత 21 రోజులుగా రోజు తప్పించి మరో రోజు కూడా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయడం లేదని ప్రజలు ఆందోళనకు దిగారు. మిషన్ భగీరథ నీళ్ళు రాక మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ అన్నారు. అలాగే నిత్యవసర కార్యకలాపాలకు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి, స్నానాలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. గ్రామంలోని మిషన్ భగీరథ నీరు రాకుండా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గ్రామంలోని వాటర్ మాన్ లు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయకుండా సమయపాలన పాటించకుండా మద్యం సేవించి కాలక్షేపం చేస్తున్నారని మహిళలు, గ్రామస్తులు, యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నాయని మరి లాల్ గడి మలక్ పేట గ్రామానికి ఎందుకు నీటీని సరఫరా చేయడం లేదని బుకాయిస్తున్నారని మిషన్ భగీరథ అధికారులను నిలదీశారు. అనంతరం కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనంగా ఉండడం వెనుక అర్థం ఏమిటని మహిళలు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిని విచారణ కోరగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన కారులో జారుకున్నారు.

# రామంతాపూర్‌లో కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన

## పహల్గాం దాడి మృతులకు నివాళి



**రామంతాపూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఉగ్ర మూఖల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మృతులకు నివాళిగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రామంతాపూర్ భారీ ఎత్తున కాగడాల ప్రదర్శన చేపట్టారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్యగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉగ్ర మూఖలు చేసిన చీకటి దాడిలో అమాయకులు మృతి చెందారన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దొంగ దెబ్బ తీసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోఫిక్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్,సుర్వి మురళి గౌడ్, వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్,జలీల్ పాష,గరిక సుధాకర్,పేట మురళి ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, నామ్ రాజీ రెడ్డి, సతీష్ గౌడ్,ముత్యాల బాబు, ముత్యాల జంగయ్య, అజ్మత్ పాషా, సతీష్ గౌడ్, బుక్కా సురేష్, భాస్కర గంగా పుత్ర, అశోక్, సందీప్,భాస్కర్, షాగా శ్రీధర్, సచీన్ ,కాషమల్ల శంకర్, శోభ, అంబిక, గాయత్రి, చింటు, నాగమల్లయ, కే స్వామి, జీ.స్వామి, షకీల్, అలీమ్, లూకాస్, సత్తిరెడ్డి,అరుణ్ సాయి, ఎస్ జంగయ్య, సత్తన్న, సలీం పాల్గొన్నారు.

## నాలా అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్లు



**మహేశ్వరం, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** దశల వారిగా మురుగు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నట్లు 23 వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుబా కాలనీలో రూ. 2 కోట్ల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులను 1వ వార్డు మాజీ కౌన్సిలర్ హసన్ షా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ రహమత్ బేగ్, మున్సిపాలిటీ ఎంఐఎం ఇన్చార్జి అహ్మద్ సాది, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

# భూ సమస్యలపై ఫిర్యాదు చేసుకునే అవకాశం

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం కుమార్





**శామీర్‌పేట, ఏప్రిల్ 24, (నిఘా న్యూస్):** భూభారతిలో సమస్యల పై అపీల్ చేసుకునే హక్కు ప్రతి ఒక్క రైతుకు ఉందని, అదేవిధంగా ప్రతి సమస్యను పరిష్కరించే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో కల్పించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. గురువారం కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో గల జయమోహన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలకు పరిష్కారం తెలుపుతూ త్వరలోనే ప్రతి గ్రామంలో తహసీల్దారు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరగుతుందని ఆ సదస్సులో వ్యక్తిగత భూ సమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు ఇస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పాసు బుక్కులు రానివారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం, అలాగే పాసుబుక్కు లలో తప్పులను సవరించడంఈ భూభారతి చట్టం ద్వారా చేయవచ్చని తప్పునిసరిగారైతుల సమస్యలు తీరుస్తామని కలెక్టరు అన్నారు. రైతులు కోరుకుంటే లైసెన్స్ కలిగిన సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యా పులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని ఇంకా పకడ్బందీగా భూ సరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టరు తెలిపారు. ధరణి వల్ల పిఒబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టరు వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలు న్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ సదస్సులో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కీసర తహసీల్దారు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటాను

### ఉప్పల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, డిపిఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయ కులు నగేష్, రాందాస్, అశోక్,రజిత, స్వర్ణలత, నాగమణి, బిఆర్ టియు నాయకులు రామాంజనేయులు,సాతం రమేష్, మారుతీరావు, యాకస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పనిచే సే నాన్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్లు, స్వీపర్లు, అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని, ఆరోగ్య భీమా సౌకార్యం కల్పించడానికి కృషి చేస్తానని, అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తేలిపారు, కార్మికులకు స్థానిక సమస్యలు కూడ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ కార్మికులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కా రానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రొంపేడు చెక్ పోస్ట్ చర్చ్ ఏరియాలో కార్డెన్ సెర్చ్



**ఇల్లందు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ రొంపేడు చెక్ పోస్ట్ చర్చ్ ఏరియాలో ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సిఐ బత్తుల సత్యనారాయణ క్యాషియో చేయడం జరిగింది. కార్డెన్ సెర్చ్ చేయగా 60 వాహనాలు పట్టుకొని సంబంధిత వాహనాల పత్రాలను పరిశీలించారు. ఎటువంటి పత్రాలు లేని 5 టూ వీలర్ వాహనాలను ఇల్లందు పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది.పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు,ఇట్టి కార్డెన్ సెర్చ్ కి చర్చ్ రొంపేడు ఏరియాలోని ప్రజలందరినీ ఒక దగ్గర పిలిపించి సైబర్ నేరాలు,మత్తు పదార్థాల, ట్రాఫిక్ లపై అవగాహన కల్పించారు, హెల్మెట్ పెట్టుకో పోవడం వల్ల జరిగే ప్రమాదాల గురించి బండి ఇన్సూరెన్స్ చేయించు కోకపోవడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు, ముఖ్యంగా గుడుంబా వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు, అదేవిధంగా మత్తు పదార్థాలను గుర్తించే డాగ్స్‌ను కూడా పిలిపించి ప్రతి కిరణం షాపులను అనుమానాస్పద స్థలాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ఎస్సై సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ సాయి చరిష్మకు ఘన సన్మానం

**ఇల్లందు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఇల్లందు ప్రభుత్వ వైద్య శాలలో డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మను ఘనంగా సన్మానించారు. ప్రకృతి ఆరోగ్య మహాసభలు ఇల్లందు పాత బస్టాండ్ అయితా కాంప్లెక్స్ లో ఘనంగా జరిగాయి.మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు కూతురు సాయి చరిష్మ ఉన్నత వైద్య విద్యను అభ్యసించి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో తన వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్ సాయి చరిష్మా సేవలను గుర్తిం చిన ఆరోగ్య సభల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు అవార్డు గ్రహీత జయరాజ్, డిఎస్పీ చంద్రభాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి చరిష్మ సేవలను ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. చిన్న వయసులోనే ఉన్నత వైద్య విద్యను అభ్యసించి, మంచి అనుభవంతో ఏజెన్సీ ఏరియా లాంటి ఇల్లందులో వైద్య సేవలను అందించడం అభినందనీయం అని కొనియాడారు.



# అంబర్ పేట పెట్రోల్ బంకులో చోరీ

### పని చేసే సంస్థకే కన్నం వేసిన ఘనులు

**అంబర్‌పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తాము పని చేస్తున్న పెట్రోల్ బంక్ యజమానిని మోసగించి ఇద్దరు క్యాషియర్లు రాత్రికి రాత్రి రూ.1.30 లక్షల నగదుతో బీహార్ కు పరారైన ఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన కె. నరేందర్ రెడ్డి కి అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తా సమీపంలోని సీపీఎల్ గేటుకు ఎదురుగా పెట్రోల్ బంక్( గణేష్ సర్వీస్ స్టేషన్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్) ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇక్కడ పెట్రోల్ బంకును నడిపిస్తున్నాడు. నరేందర్ రెడ్డి దగ్గర చాలా మంది యువకులు క్యాషియర్ లుగా పనిచేస్తున్నారు. ఇందులో బీహార్ రాష్ట్రానికి చెందిన వారు కూడా ఉన్నారు. శివసాగర్ పాశ్వాన్(22) అనే యువకుడు పనికోసం బీహార్, బంగ్రా ఫింజ్, ముజాఫిర్ పూర్ నుంచి ఇక్కడకు వచ్చాడు. ఇతను నరేందర్ రెడ్డికి చెందిన పెట్రోల్ బంకులో గత మూడు నెలల నుంచి క్యాషియర్ గా పని చేస్తున్నాడు. శివసాగర్ పాశ్వాన్ బంధువైన ఇదే గ్రామానికి చెందిన వివేక్ కుమార్(22) నెలన్నర క్రితం ఇక్కడికి వచ్చి అతను కూడా ఇదే పెట్రోల్ బంక్ లో పనికి కుదిరాడు. ఇద్దరు కలిసి క్యాషియర్ లు గా పని చేస్తున్నారు. ఈ నెల 21వ తేదీన పెట్రోల్ బంకులో విక్రయాలు జరపగా వచ్చిన రూ.1.05 లక్షల నగదును వివేక్ కుమార్, రూ.34 వేల రూపాయలను శివ కుమార్ పాశ్వాన్ లు తీసుకొని రాత్రికి రాత్రి పరారయ్యారు. మరుసటి రోజు ఈ దొంగతనం గురించి తెలుసుకున్న పెట్రోల్ బంకు యజమాని కె.నరేందర్రెడ్డి ఈ నెల 22వ తేదీన అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇద్దరు క్యాషియర్లు తమ బంకు నుంచి మొత్తం రూ.1.39 లక్షలతో ఉడాయించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అంబర్ పేట క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలోనూ ఇదే గణేష్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంకులో ఇలాంటి మోసమే జరిగింది. 2019లో ఇదే బంకులో పని చేస్తున్న మేనేజర్ ఇద్దరు క్యాషియర్లు కలిసి పెద్ద మొత్తంలో మోసం చేసి పరారయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి కూడా అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా ఇప్పటి వరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ సందర్భంగా గురువారం పెట్రోల్ బంకు యజమాని కె. నరేందర్ రెడ్డి నిఘా న్యూస్ తో మాట్లాడుతూ 2019లో శివశంకర్ అనే వక్తి మేనేజర్, చంద్రయ్య, మహేందర్ అనే వ్యక్తులు క్యాషియర్ గా పని చేశారని తెలిపారు. ఆ సమయంలో వీరిపై నమ్మకంతో తాను తన కుటుంబ సభ్యులతో కలిసి అమెరికాకు వెళ్లానని, అదే సమయంలో కరోనా ఎఫెక్ట్ మొదలైందని ఆయన తెలిపారు. ఆ సమయంలో లాక్ డౌన్ వచ్చిందని, అయితే శివశంకర్, చంద్రయ్య, మహేందర్ లు తన బంకులో పెట్రోల్ అమ్మగా వచ్చిన డబ్బును కమీషన్ పై క్రెడిట్ కార్డుదారులకు ఇచ్చారని ఆయన తెలిపారు. ఇలా లక్షల్లో ఇస్తూ దాదాపు రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు సంస్థకు బొక్క పెట్టి తనను మోసం చేశారని ఆరోపించారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత పెట్రోల్ బంక్ లో జరిగిన మోసాన్ని గుర్తించి తాను అప్పుడే అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశానని నరేందర్ రెడ్డి తెలిపారు. అప్పుడు ఎస్సైగా పని చేస్తున్న మల్లేశం ఈ కేసును చూసేవారని, అతను ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నిందితులతో సదర్ ఎస్సై కుమ్మక్కై కేసును నీరుగార్చారని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తాను తిరిగిన ఫలితం లేకుండా పోయిందని, తనకు న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. ఇదేవిధంగా బోడుప్పల్ కు చెందిన సంతోష్ నాయక్ అనే వ్యక్తి కూడా తన పెట్రోల్ బంక్ లో పనిచేసి రూ.5 లక్షలు తీసుకొని తనను మోసగించాడని నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఈ కేసు జరిగిందన్నారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



---



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం జిల్లాలో పర్యాటకులపై లక్ష్యంగా జరిగిన దాడిలో పౌరులు హతమయ్యారు. ఈ దాడి ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన బైసారన్ లోని కొండలపైని మైదానంలో జరిగింది. ఈ నిర్దాక్షిణ్యమైన దాడిలో అమాయకుల హత్యలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ బుధవారం కామ్రేడ్ వి.అన్వేష్ అధ్యక్షతన సమావేశమై తీవ్రంగా ఖండించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలియజేశారు. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని సిపిఎం జిల్లా కమిటీ తెలియ జేస్తోందన్నారు.

– కడప, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):



నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని ముష్టిపల్లి గ్రామంలో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల ప్రకారం మక్తల్ మార్కెట్ చైర్మన్ గవినోళ్ల రాధా రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్.బి గణేష్ మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు రాంరెడ్డి. చందాపురం రాములు పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ పి ఎస్ ఎస్ సి ఓ రాములు రెడ్డి బురుజు సుధాకర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ దామోదర్ డీలర్ లక్ష్మారెడ్డి బి సురేష్ రెడ్డి, గంగమ్మల నర్సింలు కావలి నందు, కావలి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

– నారాయణపేట ఏప్రిల్ 24 (నిఘా న్యూస్)

## ఇంటర్ విద్యార్థులకు కలెక్టర్ సన్మానం



**తూప్రాన్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో గీతా కాలేజీ విద్యార్థినీలు మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ఫలితాలను సాధించినారు. ముఖ్యంగా ఎంపీసీ మొదటి సంవత్సరం టీ. కృతిక 468/470 స్టేట్ సెకండ్ ర్యాంకర్, ఎంపీసీ. రెండవ సంవత్సరం కీర్తన 992/1000 డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్, బైపీసీ. మొదటి సంవత్సరం సిహెచ్ మహేష్ 433/440 డిస్టిక్ సెకండ్ ర్యాంకర్, బైపిసి. రెండవ సంవత్సరం బి. శ్రీజ 994/1000 స్టేట్ థర్డ్ ర్యాంకు, సి ఈ సి. రెండవ సంవత్సరం సిహెచ్. నిహారిక 969/1000 డిస్టిక్ ఫస్ట్ ర్యాంకు, సిఈసి. మొదటి సంవత్సరం ఎస్ డి. సాజిద్ 468/500 డిస్టిక్ సెకండ్ ర్యాంకర్లుగా ఉత్తీర్ణ సాధించి ఉన్నత స్థానంలో నిలిచారు. ముఖ్యంగా స్టేట్ ఎంపీసీలో సెకండ్ ర్యాంకు సాధించినట్టి టి. కృత్తికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించి అభినందించారు. ముఖ్యంగా ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## గంజాయి వినియోగం సమాజానికి చేటు: కలెక్టర్



**అల్లూరిజిల్లా, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గంజాయి వినియోగంతో సమాజానికి చేటని, గంజాయి నిర్మూలనా బాధ్యత అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ ఏ ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఈగల్, పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ ఉద్యోగుల శాఖ, విద్యా ఆరోగ్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ,ఐ సి డి ఎస్ ద్వమా, డి ఆర్ డి ఎ అధికారులతో గంజాయి నిర్మూలన ప్రత్యమ్నాయ పంటలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనా బాధ్యత అందరి పైన ఉందని ఉందన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొప్పుల



**ధర్మపురి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన మార్క పెద్ద మల్లయ్య గౌడ్ గురువారం మృతి చెందగా అతని కుమారుడు మార్గ సత్తయ్యను అతని కుటుంబాన్ని, గొల్లపల్లి నర్సయ్య గౌడ్ ఇటీవల మృతిచెందగా అతని కుమారుడు గొల్లపల్లి రవి కుటుంబాన్ని, రచ్చపల్లి గ్రామానికి చెందిన బైరి రాజేశం మృతి చెందగా అతని కుమారుడు బైరి సురేష్ కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, మూల మల్లేశం గౌడ్, రచ్చపల్లి రామయ్య పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లకు డ్రెస్ కోడ్ తప్పనిసరి

### ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు విధిగా డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపియవద్దని, ఆటో కి నాలుగు వైపులా నెంబర్ ప్లేట్ కనిపించాలని, ఎక్కువమందిని పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోకూడదని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయరాదని, ఆటో డ్రైవర్లు, వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఎర్ర విజయ రావు,రాజేష్, ఆదివాసి నరేష్ ముదిరాజు, ఖలీల్, ఇస్మాయిల్, జహంగీర్, సర్వార్పై మహేష్ ముదిరాజ్, రమేష్ గుప్తా, సతీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

---

# రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన నాచారం కార్పొరేటర్ శాంతి




**నాచారం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి శంకుస్థాపన చేయడం జరిగింది డివిజన్ లోని పాత గ్రామంలో ఇదివరకు 54 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. ఈ పనులను అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతితో కలిసి డివిజన్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ ,అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి ,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ , కాలనీవాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన శ్రీ వాగ్దేవి విద్యార్థులు




**బాలాపూర్, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బాలాపూర్ చౌరస్తాలో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌లో ఏ. అక్షిత, ఏ. దీపక్, సి. దినేష్ అనే విద్యార్థులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ సెకండ్ టాపర్ గా నిలిచారు. పి.జెష్నా, బి.గోపాల కృష్ణ, మార్కులు సాధించి స్టేట్ థర్డ్ టాపర్గా నిలిచారు. యు. సృజన, దేవి ప్రియ, జితిన్, మణికాంత్ రెడ్డి, 465 మార్కులు సాధించి స్టేట్ ఫోర్త్ టాపర్స్ గా నిలిచారు. అదే విధంగా 460 మార్కులకు పైగా దాదాపు 42 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అంతే కాకుండా బైపీసీలులో ప్రణతి 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ టాపర్ గా గా నిలవడం జరిగింది. ఇంటర్ సీఈసీ లో 500 మార్కులకు గాను కె. లావణ్య అనే విద్యార్థిని 490 మార్కులు సాధించడం జరిగింది. మరియు సీనియర్ ఇంటర్ బైపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను కె. సౌమ్య 993 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా ఎంపీసీలో 1000 కి గాను అద్వైత్, రతన్ చంద్ అనే విద్యార్థులు 991 మార్కులు సాంధించి స్టేట్ టాపర్స్ నిలిచారు.. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను తల్లితండ్రులను కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్, తిప్పర్తి నరసింహారెడ్డి అభినందించడం జరిగింది. అదే విధంగా విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని అభినందించారు.

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సుధారెడ్డి





**చంద్రగిరి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని రమణయ్యగారిపల్లి, దామలచెరువు పంచాయతీలలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి పాకాల జడ్పిటిసి నంగా పద్మజారెడ్డి విచ్చేసి మాట్లాడినారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నకేశవ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుధాకరయ్య, టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి, మీన, నందీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎనిమి నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించినారు. పాకాల మండలంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.అనంతరం పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొన్నారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నానికి, అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మహిళలు, చదువుకున్న ప్రతి ఒక్కరూ వ్యాపారవేత్తగా ఎదగాలని పేర్కొన్నారు. పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమము ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది, కుటుంబానికి ఆసరాగా నిలవాలని అన్నారు. చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదల కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. మహిళల్లో చైతన్యం రావాలి, అత్యాధునిక సాంకేతికతను అంది పుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలి అందుకోసమే కూటమి ప్రభుత్వం ప్రయత్నం అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు ప్రతి మహిళ ఒక భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలతో పాటు ఈ.ఓ.పీ.ఆర్.డి శశిరేఖ,మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, మర్యాద నాయుడు,కార్యదర్శి పల్గుణ,సర్పంచులు యువరాజు, సునీత, స్థానిక టిడిపి నేతలు షాజన్ భాష,జిలాని భాష, అమర్నాథ్ రెడ్డి, శివారెడ్డి, జయప్రకాష్,మోహన్ గాంధీ, సతీష్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రఘు, అనంతనేని బాలాజీ, మోహన్ కృష్ణ,రెడ్డి ప్రసాద్, బుజ్జి నాయుడు, లతీఫ్, వి.వి చౌదరి, బుజ్జి నాయుడు, చంద్రబాబు, ఆనంద నాయుడు, రమేష్, దేవ, మహిళలు పాల్గొన్నారు.

---

## ఉపాధి హామీ... పని దినాల కుదింపు జీవోను వెనక్కి తీసుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్



**మోత్కూరు, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 8 కోట్ల నుండి 6.5 కోట్ల పని దినాలకు తగ్గించడాని వెనక్కి తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడాలని, తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ బిజెపి ఎంపీలు,మంత్రులు నోరు విప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు.గురువారం మోత్కూరు మండల పరిధిలోని దత్తప్పగూడెంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని సందర్శించి వాళ్ల సమస్యలను తెలుసుకోన్నారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రం 1.5 కోట్ల పని దినాలను కోల్పోతుందని,లక్షలాది కుటుంబాలు పని కోసం ఇతర ప్రాంతాలకు వలసబోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఒక పథకం ప్రకారమే గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలను నీరుగారిస్తుందని విమర్శించారు.దేశవ్యాప్తంగా కొత్త జాబ్ కార్డులను ఇవ్వకుండా,పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులను కోత విధించిందని, ఉదయం పూట, సాయంత్రం పూట ఆన్ లైన్ మస్టర్,ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు ఉపాధి జాబ్ కార్డు నంబర్ల ఆన్ లైన్ పేరుతో కోట్లాదిమంది పేదలను ఉపాధి పనికి దూరంగా పెట్టిందని ఆవేదన వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, సుజాత, వసంత, మారెమ్మ, బిక్షం, రమేష్, జానకి, కిష్టయ్య, నరసయ్య, జనమ్మ, సైదులు రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన మార్నింగ్ వాకర్స్



**సిద్దిపేట, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** జమ్ము కాశ్మీర్లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిద్దిపేటలో మోడరన్ బస్టాండ్ వద్ద గురువారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గాదె సంతోష్ కుమార్ , శివకుమార్ మాట్లాడారు అమాయకులు 26 మంది పర్యాటకలను చంపడం సరైనది కాదన్నారు. ఇది కేవలం 26 మంది దాడి కాదని పూర్తిగా దేశంపై జరిగిన దాడిగా అభివర్ణించాలన్నారు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ పై చర్యలకు ఉపక్రమించడం శుభ పరిణామం అన్నారు. వెంటనే సర్జికల్ స్ట్రైట్ లాంటి చర్యలు తీసుకొని ఉగ్రవాదులను మట్టుబెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకుడు శ్రీకాంత్, అసోసియేషన్ ప్రతినిధులు గణేష్, భరత్, కిరణ్, అరుణ్, శివ, రమేష్, శ్రవణ్, సతీష్, వెంకటేష్, రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మే డేను విజయవంతం చేయాలి

**బాలాపూర్ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మే ఒకటో తేదీన సిఐటియు ఆధ్వర్యంలో జరగనున్న మేడే వేడుకలను జయప్రదం చేయాలని యూనియన్ బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు దాసరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్పొరేషన్ మేడే వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ ల అమలు రద్దు, కనీస వేతనం 26 వేల రూపాయలు, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాల అమలు, వారానికి ఐదు రోజుల పని దినాల అమలు కోసం కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పనులను పరిశీలించిన నేతలు



**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో పునర్నిర్మాణము చేయబడుతున్న బొడ్రాయి పనులను పరిశీలన చేస్తున్న నిర్మాణ కమిటీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచ్లు జినుకల దానయ్య చెమ్మయ్య మాజీ ఎంపీటీసీ చంద్రయ్య సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ సంఘం అధ్యక్షులు లింగయ్య గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ ఓరుగంటి రామచందర్ ముదిరాజు సంఘం కార్యదర్శి పిట్టల సుధాకర్ ఆవుల బిక్షం సురకంటి నాగిరెడ్డి కొయ్య గురు మధు మీసాల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల

**భారీగా డొనేషన్లు వసూలు చేస్తున్న పట్టించుకోని అధికారులు**


**కరపత్రం విడుదల చేసిన విద్యార్థి సంఘం నాయకులు**



**మోత్కూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణంలోని ప్రభుత్వ గుర్తింపులేని శ్రీ చైతన్య పాఠశాలకు తల్లిదండ్రులు తమ పిల్లలని పంపి భవిష్యత్తును అంధకారం చేయొద్దని విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శాంతి కుమార్,బుర్రు అనిల్ కుమార్ అన్నారు. గురువారం విద్యార్థి సంఘ నాయకులు మోత్కూరు లోని శ్రీ చైతన్య పాఠశాలను మూసి వేయాలని కరపత్రికను ఆవిష్కరించారు. ఇప్పటికే ఒక సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం ఏం సమాధానం చెప్తారో అని, పర్సంటేజ్ కి కక్కుతి పడి విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేసి నవంబర్ నుండి అడ్మిషన్ చేయడం ఏంటని,ఇంతకుముందు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.తక్షణమే శ్రీ చైతన్య పాఠశాలపై డిఈఓ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పలపల్లి చరణ్,జిల్లా రాకేష్,చందు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో ర్యాంకర్ సాధించిన...

**శివానిని అభినందించిన ఎర్రబెల్లి స్వర్ణ**



**వరంగల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన ఈట్టబోయిన సాయి శివాని యు పి ఎస్ సి సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 11వ ర్యాంక్ సాధించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వారు ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో తమ లక్ష్యాన్ని సాధించి ఎంతోమంది యువతరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు దూపం సంపత్, జన్ను రవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సీనియర్ నాయకులు పెండ్యాల కొమురయ్య, గొర్రె ప్రశాంత్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో 55 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి**



**తాండూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. యాలాల మండలం బండమీదిపల్లి నుండి బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం వరకు రహదారి నిర్మాణానికి ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 55 కోట్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామానికి పర్యటించి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా అభివృద్ధి పనులు చేస్తుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాలీద్, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### ఈ నెల 28న ఛలో కలెక్టరేట్..

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్



**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న జరిగే సిపిఎం పార్టీ పాదయాత్ర సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున మహాధర్నను కలెక్టరేట్ ముందు జయప్రదం చేయాలని కరపత్రాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారుతున్నారు కానీ పాలనా తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టవలసిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా ఉన్నదని బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని ఆందోళన వ్యక్తపరిచారు. మంజూరైన ధర్మారెడ్డి పల్లి పిల్లాయి పల్లి పునాది గాని కాల్వ పనులు ఎంత కాలానికి పూర్తి అవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాలువలు తవ్వి ఏళ్లు గడిచిన నీళ్లు ఎందుకు పారడం లేదని షామీర్పేట ను రిజర్వాయర్ చేసి బొమ్మలరామారం తుర్కపల్లి భువనగిరి ప్రాంతాలకు నీరిస్తామని ఏళ్ల తరబడి పోరాడిన పాలకులను ఏమని సంబోధించాలని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లాలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని సిపిఎం పార్టీ పిలుపు అందుకొని ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహా దర్నాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మద్దెల రాజయ్య సిరిపంగి స్వామి రచ్చ గోవర్ధన్ వేముల బిక్షం గాజుల ఆంజనేయులు పల్సం స్వామి రాగిరి కిష్టయ్య సీసా శ్రీనివాస్ వడ్డే బోయిన మహేందర్ చెరుకు అనిల్ మొగిలిపాక నరసింహ మల్లేష్ కొల్లూరి ఐలయ్య తాడబోయిన యాదయ్య నరసింహ బందెల పోచయ్య వరప్రసాద్ నాగరాజు బోగారం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక



**సిద్దిపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సంబంధిత అధికారులను, బ్యాంకులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లతో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా దాదాపు 60 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిలో నుండి జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం శాఖల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని అన్నారు. శుక్రవారం మండల స్థాయిలో ఎంపీడీవోలు, బ్యాంకరులు సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలు, బ్యాంకుల వారీగా దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు. ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంకులలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల వారీగా, బ్యాంకర్ల వారీగా సిద్ధం చేసిన లబ్ధిదారుల జాబితాను మే 21వ తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, సెట్విన్, పరిశ్రమలు శాఖల అధికారులు, బ్యాంకర్లు, నాబార్డ్ ఏజీఎం తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి వర్ధంతి




**వలిగొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** వలిగొండ మండలపరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం అమరజీవి సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి 19వర్ధంతి కార్యక్రమం మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణిఉపేందర్ రెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ పైళ్ల మల్లారెడ్డి తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి ఇచ్చిన రాజకీయ వారసత్వంతో చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను పట్టి తన చివరి శ్వాస వరకు నిలిపాడని గుర్తుచేశారు, గ్రామానికి సర్పంచ్ గా నీతి,నిజాయితీతో పనిచేశారని సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో ఎన్నారై డా. పైళ్ల మల్లారెడ్డి ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల, పాఠశాల భవనాలను పూర్తి చేయించడంలో కీలకంగా వ్యవహరించి విద్యా గొప్పతనాన్ని గుర్తించిన వ్యక్తన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పివిఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,నాయకులు పైళ్ల చిన్న మోహన్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, చెరుకు జంగయ్య, పోలేపల్లి పెద్ద స్వామి,కొండే మల్లయ్య,మంగ నరసింహ, మంగ పాండు,మొగిలిపాక బొందయ్య, వడ్డేమాని వెంకటయ్య,కాటేపల్లి పాండు, వెంకటేశం,మంగ ఉప్పలయ్య,బోదాసు సోములు,లతో పాటు గ్రామంలోని మల్లారెడ్డి అభిమానులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

## తిరుమలకుంట విద్యార్థులకు గ్రామస్థుల సత్కారం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామానికి చెందిన జుజ్జురి పోతురాజు గౌడ్ -మంగ దంపతుల కుమార్తె జుజ్జురి సాయి పద్మ ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కులకు 987 మార్కులు సాధించి కాలేజీ ఫస్ట్ మార్కులు సాధించింది. ఇదే గ్రామానికి చెందిన బొల్లుకొండ చెన్నారావు-సావిత్రి దంపతుల కుమారుడు బొల్లుకొండ లీలా వర ప్రసాద్ ప్రథమ సంవత్సరం సిఇసి 500 మార్కులకు గాను 477 మార్కులు సాధించి కాలేజీ ఫస్ట్ మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా వాళ్ళను ఆదర్శంగా తీసుకొని గ్రామ విద్యార్థులు మరింత ముందుకు సాగాలని, పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు గ్రామస్తులు సూచించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిమకుర్తి శ్రీను కొత్తపల్లి సీతారాములు, బొల్లుకొండ చెన్నారావు, పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్తిబాబు, కోసూరి నాగు, పల్లెల తరుణ్, సిద్దెల రాము, సంకా పూర్ణం, గద్దం యేసు, జుజ్జురి కొమరయ్య, పానుగంటి చేన్నకేశవులు, మోదుంపరవు నాగు, కొనాకళ్ళ శ్రీను, పొట్టా వెంకన్నబాబు, పల్లెల గణేష్ తలగాని చిట్టిబాబు, మామిడి వెంకటమహాలక్ష్మి, కొత్తపల్లి వాణి, పల్లెల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ దాడిని ఖండించిన సాకేత్ సీనియర్ సిటిజన్స్



**మేడ్చల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను గౌడవల్లిలోని సాకేత్ ప్రణామం నిర్వాసితులైన సీనియర్ సిటిజన్స్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు గురువారం సాయంత్రం నల్ల బ్యాడ్జీలతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సమావేశమయ్యారు. అనంతరం రెండు నిముషాలు మౌనం పాటించారు. పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేశారు. అలాగే వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక నాయకుడు వరప్రసాదరావు మాట్లాడుతూ పహల్గాం దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడినవారు దేశానికి శత్రువులన్నారు. ఈ విషాద సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కాశ్మీర్ ప్రజలకు బాసటగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ మాజీ అధ్యక్షుడు భక్తవత్సలరావు, ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి డా.వల్లభేంద్రరెడ్డి, కోపరేటివ్ సొసైటీ ట్రెజరర్ శేష సాయి, కుమారస్వామి, నిర్మల, చంద్రకాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి**



**తాండూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని కాశీంపూర్ గ్రామంలో ఐకెపి మేనేజర్ పద్మారావు, కాసీం పూర్ గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు మంగమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. మహిళా సంఘాలు ముందుకు వచ్చి వ్యాపారాలు చేసుకోవాలని, ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సీ.సీ.లు రాములు, నర్సమ్మ, శేవ్య నాయక్, సుల్తానా, సరళ, కృష్ణ, మహిళా సంఘం కార్యదర్శి అరుణమ్మ, కోశాధికారి సునీత, మహిళా సంఘం సభ్యులు బాలమణి, పద్మమ్మ, వినోద, వెంకటమ్మ, రైతులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్ మృతులకు యాక్ నివాళులు




**పంజాగుట్ట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జమ్ముకశ్మీర్ పహల్గాంలో టూరిస్టులపై జరిగిన దాడిని ఖండిస్తూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయం భగత్ సింగ్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అందాల కాశ్మీరును తిలకించడానికి వెళ్లిన టూరిస్టులపై అత్యంత దారుణంగా కాల్పులు జరిపి 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలంటూ నినాదించారు. భారతదేశంలోని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు. పర్యాటకులు మన దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందాన్నారు. పార్టీలు ఏవైనా, అధికారం ఎవరిదైనా దేశ ప్రజల రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పహల్గాంలో జరిగిన సంఘటన యావత్తు దేశాన్ని కదిలించిందని, మరోసారి ఇలాంటి దుశ్చర్యాలు జరగకుండా పార్టీలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీకరప్షన్ పౌండర్ రాజేంద్ర, గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, మహిళా చైర్మన్ డా. స్రవంతి, రాష్ట్ర మహిళా అధ్యక్ష, కార్యదర్శులు గీతానంద్, స్వప్న, జాతీయ కార్యవర్గసభ్యులు కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, నాగేంద్ర, పాశిగంటి వంశీకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడులను ఖండించిన వాసవి, వనిత క్లబ్ సభ్యులు




**కూచిపూడి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మొవ్వ మండల శాఖ వాసవి క్లబ్ కూచిపూడి,వనిత క్లబ్ కూచిపూడి ఆధ్వర్యంలో కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో 26 మంది అసువులు బాసిన పర్యాటకుల ఆత్మల శాంతి కోసం మానవతా అధ్యక్షుడు తాళ్లూరి మోహన్ కుమార్ స్టీల్. కొట్టు దగ్గర నుంచి వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం కూచిపూడి పెదపూడి మొవ్వ రోడ్డు కృష్ణ పురం రోడ్డు. నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవతావాదులు ఆర్యవైశ్య నాయకులు దేశ ఐక్యతకు సమగ్రతకు చేయి చేయి కలుపుదాం తీవ్రవాద నిర్మూలనకు మన దేశంకోసం దేశ సమగ్రతకు పాటుపడుతున్న మన భారత్ మిలటరీ జవాన్లకు వెన్నంటూ నిలబడదాం మన వంతు చేయుతనిద్దాం. ఈ నిరసన కార్యక్రమానికి మానవతా అధ్యక్షులు సభ్యులు చైర్మన్ కో చైర్మన్ గౌరవ డైరెక్టర్స్ వాసవి క్లబ్ వనితా క్లబ్ మానవతావాదులు సంఘీభావం తెలిపి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** భూ భారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చే భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సదస్సులలో వచ్చిన సమస్యలు తహసిల్దార్ స్థాయిలో ఉంటే వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. గురువారం సాయంత్రం రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ మద్దూరు మండలంలోని భీంపూర్, నాగంపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను సందర్శించి, సదస్సులకు ఎలాంటి భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే సదస్సుల నిర్వహణ కు అధికారుల బృందాలను పెంచాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు గా మద్దూరు ఎంపిక చేయబడిందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి కావాలని ఆమె అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులను మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో క్యాటగిరిల వారీగా విభజించాలని తెలిపారు. మద్దూరు మండలంలో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యే వరకు మద్దూరు మండలంలోనే ఉండాలని ఆర్డీఓ రామచంద్రనాయక్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్, డీ టీ వాసుదేవ రావు, ఆర్. ఐ. లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని గురువారం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ దారుణ ఘటన యావత్ దేశ ప్రజల్ని కలచివేసింది, విషాదంలో ముంచిందన్నారు. ఈ దాడి దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడిగా అభివర్ణించారు. పర్యాటకులపై ఇలాంటి పాశవిక చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి త్వరితంగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దేశ భద్రతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల కుట్రలు ఎన్నిసార్లు చేసినా, భారత ప్రజల ఐక్యతను, మన సైనిక బలాన్ని తలదన్నలేవని నామ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై భారత్ ప్రభుత్వం కఠిన వైఖరితో అవలంబించాలని కోరుతూ ఈ దాడికి బాధ్యులైన ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత భద్రతా బలగాలు ఎప్పటికప్పుడు దేశాన్ని కాపాడడంలో చేస్తున్న త్యాగాలను కొనియాడారు. ఇలాంటి ఘటనలు దేశ సమగ్రతకు, శాంతికి విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేయాలి



**మోత్కూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం గురువారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలంలోని రాగి బావి గ్రామ శాఖ అధ్యక్షుడు పసునూరి సత్తిరెడ్డి,పనక బండ గ్రామ సమావేశం లోతుకుంట స్వామి అధ్యక్షతలో జరిగింది. ఈ సమావేశానికి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ హాజరై మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికులవలె పనిచేసి ఈనెల 27 న జరిగే వరంగల్ బహిరంగ సభను కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, పనకబండ మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్,బత్తిని మహేష్,బోటిక ధనుంజయ్, పొన్నబోయిన మచ్చ గిరి,సీనియర్ నాయకులు కక్కెరని వెంకటేశం,ఏళ్ల నర్సిరెడ్డి,ఎలుగ వెంకట్ రెడ్డి, రాంపాక మల్లేష్,యూత్ నాయకులు రాంపాక ఉపేందర్,రాం పా క స్వామీ,బాసాని గణేశ్,మగ్రి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మద్దూర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా లింగాల్ చెడు వాగు నుంచి గురువారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ ను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ యజమాని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రఘు నాయక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# రైతులకు చుట్టంలా భూ భారతి చట్టం

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**మోత్కూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మోత్కూర్ మండల కేంద్రంలో గురువారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మనిషికి ఆధార్ కార్డు ఎంత అవసరమో, భూమికి భూదార్ అంతే అవసరమన్నారు. భూభారతి చట్టం రైతులకు చుట్టంలా మారుతుందని, ఇకపై భూమిపై ఎలాంటి వివాదం లేకుండా శాశ్వత రికార్డులతో రైతులకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, నమూనాలు,రికార్డులు ఇప్పుడు ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుండడం గొప్ప పరిణామమని, భూభారతి పోర్టల్ ద్వారా రైతులు, భవిష్యత్తులో భూ వివాదాలు కూడా తగ్గుతాయని అన్నారు. ఈ చట్టం ఒక్క రాత్రిలో తలపెట్టినది కాదని, 6 నెలల పాటు సాగిన మేధో మధనంలో రాజకీయ నేతలు,రైతు సంఘాలు, న్యాయవాదులు పాల్గొన్నారన్నారు. ప్రతి అంశాన్ని శోధించి,చర్చించి, ప్రజల ప్రయోజనాల కోసం రూపొందించ బడిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా రైతులకు అటార్నీ లేకుండా, ఉచితంగా న్యాయసలహా పొందే అవకాశం కలుగుతుందని, ప్రపంచ చరిత్రలో ఇలాంటి పారదర్శక, ప్రజానుకూల వ్యవస్థను చూడలేమన్నారు. న్యాయానికి మారు పేరు భూభారతి అని గర్వంగా ప్రకటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంలో దీనిని ప్రారంభించడం ఉద్దేశ పూర్వకమే అని, న్యాయం,సమానత్వం, పారదర్శకత ఇవే ఈ చట్టానికి మూల స్తంభాలని రెవెన్యూ సేవలు ఇకపై నాణ్యంగా,వేగంగా, పారదర్శకంగా అందిస్తామన్నారు. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు ఇక సులభంగా పరిష్కారం కానున్నాయని కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ ధరని చట్టం రైతులను దారుణంగా నలిపింది. కానీ భూభారతి చట్టం పేదలకు, బీదలకు, సన్న, చిన్నకారు రైతులకు నిజమైన న్యాయాన్ని అందించగల చట్టం అని అన్నారు. ప్రజల కోసం ఈ చట్టాన్ని తయారు చేశారని అన్నారు. ధరణి ఎన్నో చికాకులను తెచ్చిపెట్టిందని, కానీ భూభారతి ఎంతో సులభంగా ఉంటుందన్నారు. రికార్డులు, పారదర్శకంగా ఉంటాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం, ప్రజల కోసం, భూముల కోసం స్పష్టమైన చర్యలు తీసు కొంటున్నారని, వ్యాఖ్యానించారు. జూన్ 2 నుంచి భూభారతి చట్టాన్ని పూర్తి స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు గ్రామాల్లో అవగాహన సదస్సులు జరుగుతాయని తెలిపారు. భూమికి సంబంధించి గతంలో ఎన్నో చికాకులు ఎదురవుతుండేవి. కానీ ఇప్పుడు టెక్నాలజీ ఆధారంగా పారదర్శక విధానం ఏర్పడుతోంది. రైతులు ఏ డిపార్ట్మెంట్ చుట్టూ తిరగకుండా, తమ సమస్యలకు ఒకే వేదికపై పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇది రైతుల కోసం తీసుకున్న చారిత్రక నిర్ణయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కృష్ణ రెడ్డి, వీర రెడ్డి,మండల ప్రత్యేక అధికారి యాదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పి ఏ సి ఎస్ పేలపూడి వెంకటేశ్వర్లు,పోచం జగన్, మార్కెట్ డైరెక్టర్లు ఎండి సమీర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, ఎంపీడీఓ బాలాజీ, తహశీల్దార్ ఉపేందర్,గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, ఫైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ,లోక్ సత్తా సోమిరెడ్డి, అవిలిమల్లు, దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచి పోనున్న బిఆర్ఎస్ సభ

### అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్ పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** వరంగల్ లో ఈనెల 27న నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అంబర్ పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం గోల్నాక తులసీ నగర్ లోని క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే పార్టీ డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లో నుంచి పదివేల మంది వరకు సభకు తరలిరావాలని కోరారు. దీనికిగాను తగినన్ని బస్సులను, కార్లను సమకూర్చుతున్నట్లు వెల్లడించారు. డివిజన్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి భారీగా సభస్థలికి తరలి రావాలని కోరారు. ఈ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, బాగ్ అంబర్ పేట్ డివిజనల్ అధ్యక్షుడు చందు, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు భీష్మ దేవ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, గోల్నాక డివిజన్ ప్రధాన కార్యదర్శి భూపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చర్యలపై దేశ ప్రజల హర్షం

### టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్



**తిరుపతి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద దాడిలో పర్యాటకుల మృతి ఎంతో బాధాకరమని తిరుపతి జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో మరణించిన కుటుంబాలను విశాఖలో సీఎం చంద్రబాబు పరామర్శించి ఓదార్చిన విషయాన్ని గుర్తు చేశారు. జరిగిన ఘటనపై మోదీ నాయకత్వంలోని క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలంతా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పక్క దేశాలతో భారతదేశం ఎంతో సఖ్యంగా ఉంటోందని, అయితే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సైన్యం కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పర్యాటకులపై దాడికి తెగబడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో జరిగిన దాడుల్లో మతం,కులం పేర్లు తెలుసుకొని మరి వారిని కాల్చి చంపడం దారుణమైన చర్య అని అన్నారు. ఉగ్రదాడిపై భారతదేశంలో పాటు ఇతర దేశాలు కూడా కలిసి ఉక్కు పాదం మోపేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సైన్యం కూడా ఎంతో కష్టించి పనిచేస్తుందన్నారు. సైన్యానికి దేశ ప్రజలంతా కూడా మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, మాజీ కౌన్సిలర్ హేమంత్ యాదవ్, మాజీ గంగమ్మ గుడి బోర్డు మెంబర్ సుధాకర్ రెడ్డి, టిడిపి నేతలు సుబ్బు యాదవ్, ఎస్.కె.శ్రీధర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సామన్యులతో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

### చిలుకా నగర్ లో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట కాంగ్రెస్ నేతల భోజనం



**చిలుకా నగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ వాస్తవ్యులైన బాకీమల్లేశ్వరి అనే ఓ సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొలువుదీరిన అతి తక్కువ కాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని పరమేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు, ఆగం రెడ్డి బొట్టు రాజేష్, నల్లవల్లి మహేందర్ అమరేశ్వరి, గండికోట గణేష్, దండుగుల్ల శంకర్, మాము నజీర్, శ్రీరాములు, జంగన్న, సుబ్బారావు, నారోజు రాధాకృష్ణ, అమర్, సత్యం, కిరణ్, జగదీశ్వర్, పిట్టల సాయిలు,పాశం శ్రావణ్, సురేష్ గుప్తా, అల్తాఫ్ అర్జున్, గీత, సంపూర్ణ, సమత, రంగమ్మ, బి.జ్యోతి, కె.జ్యోతి, విజయ, భాగ్యలక్ష్మి, సునీత, నౌకాంత్ రెడ్డి, కిరణ్, సోనా, సందీప్, విక్కీ ప్రణీత్, అభినయ్ చిలకానగర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ ఉగ్రవాద చర్యలకు మూల్యం తప్పదు

### హిందూ బంధువుల ఐక్యత ఆవశ్యం

### రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఘన నివాళి



**తిరుపతి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాశ్మీర్ లో జరిగిన పాక్ ఉగ్రవాద ముస్లిం ముష్కరుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఘన నివాళి అర్పించింది. ముస్లిం ఉగ్రవాద కిరాతకులు అతి దారుణంగా హిందూ బంధువులను ఏరి కోరి చంపడం అతి దారుణమని, ఇందుకు పాక్ మూల్యం చెల్లించక తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రాజు, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల,జిల్లా అధ్యక్షులు సుందర కుమార్ రాజు, ఉపాధ్యక్షులు సిరిగిరి శంకర్ రాజు, హేమంత్ రాజు, మాధవ రాజు తదితరులు హెచ్చరించారు. రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లోని ఆర్ హెచ్ వి ఎస్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాక్ ముష్కరుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన హిందూ బంధువులకు అశ్రు నివాళులు అర్పించారు. ప్రస్తుతం హిందువుల ఐక్యత ఆవశ్యకతను, అవసరాన్ని వివరిస్తూ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించారు. పహల్ గాం లో జరిగిన పాకు ఉగ్రవాద చర్య అతి కిరాతకమైనదని, మానవ మాత్రులు క్షమించరాదని, పర్యాటకుల గుర్తింపు కార్డులు చూసి హిందువులని నిర్ధారించుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్న ముస్లిం ముష్కరులకు తగిన గుణపాఠం తప్పదని ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు ఉద్ఘాటించారు. భారతదేశంలో మోడీ, యోగి ద్వయంతో పాక్ తోక ముడువక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు భారతదేశంలో పునరావృతం కాకూడదని భగవంతుని ప్రార్థిస్తూ మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ప్రతినిధులు మాధవ రాజు, హేమంత్ రాజు, వెంకటేశ్వర్లు రాజు,లోక్ సింగ్ షణ్ముగం,సాల్వ వెంకట మునిరాజు,భరత్,భాస్కర్ రాజు, ఎల్ఐసి శ్రీనివాసులు, చిన్నప్ప రాజు, నీరజ, పద్మజ, సాయి,భార్గవి, మనోహర్ యాదవ్,గురు ప్రసాద్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తిని నమ్ముకున్న స్వర్ణకారులను ఆదుకోండి

### మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య



**ముస్తాబాద్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జగదాంబ జ్యువెలరీ మాల్ కు అనుమతి ఇవ్వొద్దని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో గురువారం నుండి రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణ స్వర్ణకారులు ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతుంటే మూలుగుతున్న నక్క మీద తాటి కాయ పడ్డట్టు రాజస్థాన్ కు చెందిన వ్యాపారస్తులు జువెలరీ మాల్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ మాల్ ప్రారంభమైతే మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయచేసి అధికారులు రాజకీయ నాయకులు అనుమతి ఇవ్వద్దని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ కుల వృత్తులు చేసే వారిని ఆదుకుంటామని భరోసా కల్పించి మాట తప్పిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, సంతోష్,భాస్కర్,అమర్,రవి బ్రహ్మం, ఈశ్వరయ్య, జగన్నాథం,సత్యనారాయణ, శ్రీనివాస్, హనుమయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీరి మృతులకు న్యాయవాదుల సంతాపం



**ధర్మపురి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** కాశ్మీర్ రాష్ట్రంలోని పల్గాం గ్రామంలో టెర్రరిస్టులు టూరిస్ట్ ల పై చేసిన దమనకాండకు నిరసనగా గురువారం జూనియర్ సివిల్ కోర్టు నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే ధమనకాండలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి,మాజీ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఈదుల ప్రదీప్ రెడ్డి,కోశాధికారి అకారి రాజేశం,క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి భీమారపు సంపత్ పాల్గొన్నారు.

## కాట్రేవుపల్లిలో పేకాట రాయుళ్ల అరెస్టు



**నారాయణపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంతన్ గోడు, కాట్రేవుపల్లి గ్రామ శివారులలో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో మక్తల్ సీఐ రామ్లాల్ ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 31,900 రూపాయలను, 12 సెల్ ఫోన్లను, మూడు బైక్లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 12 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్లాల్ తెలిపారు.

## హై టెన్షన్ విద్యుత్ తీగలను అనుకుని అక్రమ నిర్మాణం

### గోవా కట్టెలు కడుతూ విద్యుత్ షాక్ కు గురైన భవన నిర్మాణ కార్మికుడు




**అంబర్ పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని కమలానగర్ బస్తీలో హై టెన్షన్ కరెంట్ తీగలను ఆనుకొని నిర్మిస్తున్న భవనంపై గోవా కట్టెలు కడుతున్న ఇద్దరు కూలీలు విద్యుత్ షాక్ కు గురై గాయపడ్డారు. స్థానికుల కథను ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కమలానగర్ బస్తీకి చెందిన రవి అనే వ్యక్తి జిహెచ్ఎంసి అనుమతి లేకుండా జి ప్లస్ త్రీ భవనాన్ని నిర్మిస్తున్నాడు. హై టెన్షన్ విద్యుత్ తీగలను అనుకొని ఈ భవనాన్ని నిర్మిస్తున్నాడు. గురువారం నేరెడ్ మెట్ ప్రాంతానికి చెందిన నరసింహ(50), మరో కూలీతో కలిసి నిర్మాణ పనుల్లో భాగంగా పై అంతస్తులో గోవా కట్టెలు కడుతున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు కూలీలకు హై టెన్షన్ విద్యుత్తు తీగలు తగిలి కరెంట్ షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదంలో నరసింహ మూడో అంతస్తు నుంచి పైనుండి కిందపడి తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మరో కూలికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నరసింహను స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్ఐ విజయ్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసును అంబర్ పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సిఐటియు



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ హాజరై మాట్లాడుతూ మే డే కార్మికుల దినోత్సవం 8 గంటల పని దినాలు అనేకమంది కార్మిక వీరులు రక్తం చిందించి సాధించిన రోజున కార్మికులందరూ ఈ మే డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలని, మార్చివేసి కార్మికులకి ఎటువంటి హక్కులు లేకుండా యాజమాన్యాలు చెప్పే విధంగా వినాలని ఎనిమిది గంటల పని దినాలు ఎత్తేసి 12 గంటల పని చేయాలని కార్మికుల హక్కుల్ని కాలు రాయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మేడే కార్యక్రమాన్ని కార్మిక వర్గం అంతా పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, కార్మికులు మైసయ్య ,పోచయ్య ,రవి, పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**హిమాయత్ నగర్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** హిమాయత్ నగర్ లోని స్ట్రీట్ నెంబర్-11లో ఆక్రమ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు దీన్ని కూల్చారు. అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హిమాయత్ నగర్ వీధి నెంబర్ 11 లో విశాల్ పుట్టి భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఈ నిర్మాణాన్ని కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో గురువారం టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య, చైన్ మేన్లు శ్రీధర్, అనిల్, రాజయ్య, సదానంద్ తదితరులు భవనాన్ని కూల్చివేశారు.అదే విధంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్ పూర్ సాయినగర్ లోని సాయిబాబా టెంపుల్ చుట్టూ ఆక్రమంగా ఏర్పాటు చేసుకున్న 25 స్క్రాప్ దుకాణాలను కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రసన్నను సన్మానించిన కమిటీ సభ్యులు




**బెల్లంకొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి సముద్రం మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి అన్నారు.పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని బి.ప్రసన్నను గురువారం పాఠశాలలో అభినందించారు ఈ సందర్భంగా గడ్డిపర్తి జ్యోతి సముద్రం మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణతో సంకల్పిస్తే ఏదైనా సాధించవచ్చును అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అధ్యాపక సిబ్బందితోపాటు మండల స్థాయిలో 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి ప్రసన్నను దుశ్యాలువాలతో సన్మానించారు.వెన్న సితారామిరెడ్డి విద్యార్థినికి ఐదు వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్,ముప్ప కొండ నాగేశ్వరరావు,బుజ్జి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మదర్ డైరీని ఆర్థికంగా ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్




**ఆలేరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** నష్టపోయిన కూరుకుపోయిన మదర్ డైరీ కి 50 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు గురువారం ఆలేరు వైయస్సార్ గార్డెన్లో జరిగిన తెలంగాణ పాల రైతుల రాష్ట్ర సదస్సులు ముఖ్యఅతిథిగా పాల్గొని రంగారెడ్డి మాట్లాడుతూ మదర్ డైరీ విజయ డైరీ కరీంనగర్ డైరీ ముల్కనూర్ డైరీలతో పాటు ప్రైవేటు డైరీలు తక్కువ రేటుకే పాల సేకరణ చేసి రైతులకు నష్టం చేకూర్తున్ననని అన్నారు ప్రభుత్వ సంస్థ అయిన విజయ డైరీ రెండు బిల్లులు పెండింగ్లో ఉన్న సమయంలో భువనగిరి కలెక్టరేట్ దగ్గర చేసిన ధర్నా అనంతరం 50 కోట్లు గ్రాంట్స్ రిలీజ్ చేసిందని గుర్తు చేశారు ప్రస్తుతం మదర్ డైరీ ఐదు బిల్లులు పెండింగ్ లో ఉంచి పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు. సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అప్పుల నుండి బయట పడాలంటే మొదటి ఏరియా అమ్మాలని పాలకొక వర్గం నిర్ణయించడం దారుణం అని అన్నారు. నష్టాలకు కారణం రైతులు కాదని పాలకవర్గాలు చేసిన తప్పి దాలే దీనికి కారణమని అన్నారు పాడి రైతుల కష్టార్జితంతో కూడబెట్టిన ఆశలను అమ్మేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేని పేస్టో పెట్టిన విధంగా ఐదు రూపాయలు ఇన్సెంటివ్ రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా లీటర్ పాలకు 80 రూపాయలు చెల్లించాలన్నారు. ప్రతి 10 రోజులకు ఒకసారి పాలబిల్లు చెల్లించాలి ప్రైవేటు పాల సేకరణను నియంత్రించి పాల రైతులకు నష్టం జరగకుండా పాల ధరలను పెంచి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని అన్నారు, పాడి పశువులకు దాన 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలి అని జూలకంటి రంగారెడ్డి అన్నారు. గడ్డి కోసే యంత్రాలను 80 శాతం సబ్సిడీపై, ఇవ్వాలన్నారు పాడి పశువులకు పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ఆ బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు భూమిలేని వారికి వ్యవసాయ కార్మికులకు 90 శాతం సబ్సిడీపై పాడి పశువులను పంపిణీ చేయాలన్నారు. పశువుల కొట్టం నిర్మాణానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ ఇవ్వాలని అన్నారు పాల రైతులకు మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమానికి పాల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వహించగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతిరెడ్డి సుదర్శన్ తీగల సాగర్ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి పెసరకాయల జంగారెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి మాటూరు బాలరాజు గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి చీరిక అలివేలు సంజీవరెడ్డి మదర్ డైరీ మాజీ డైరెక్టర్లు దంతూరి సోమిరెడ్డి బిక్షపతి కందాడి సత్తిరెడ్డి బబ్బూరి పోశెట్టి వివిధ సొసైటీల చైర్మన్లు రాజపేట మండలం పాల సంఘం చైర్మన్ మదర్ డైరీ సంజీల భాస్కర్ గౌడ్ పి భాస్కర్ రెడ్డి ఎలగందుల నాగరాజు దూడల సురేష్ జోబు శ్రీనివాస్ మచ్చ భాస్కర్ గన్నెబోయిన విజయభాస్కర్ పొట్టి శ్రీను సుధా గాని సత్య రాజయ్య వడ్డేమాన్ బాలరాజ్ మరిగాడి అశోక్ మురిగాడు అంజయ్య పాల సంఘం చైర్మన్ లు పాల రైతులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రైతులు అహర్నిశలు శ్రమించి పండించిన పంటకు ప్రభుత్వ గిట్టుబాటు ధర కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి వెల్లడించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో నవాంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం ద్వారా సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నావంద్గి మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్, ఖాలీద్, మండల స్థాయి అధికారులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**డోర్నకల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, గురువారం మున్సిపల్ కేంద్రంలోని వ్యాపారవేత మున్న నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ లో అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు, డోర్నకల్ మున్సిపాల్టీ 4వ వార్డు కౌన్సిలర్ జర్పుల వీరన్న 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారిచిత్రపటానికిపూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల సుమీర్ చంద్ జైన్, కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, ఖాదర్ బాబా, భూక్య తారా చందు, హరికృష్ణ, దాసరి నాని, మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్, రెడ్డబోయిన శంకర్, వర్తకసంఘనాయకులుకాలా మహేందర్ కుమార్ జైన్, సురేందర్ కుమార్ జైన్, వ్యాపారులు. పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మే 11న మాలల ఆత్మీయ గౌరవ సభ



**తిరుపతి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** మే 11న మాలల ఆత్మీయ గౌరవ సభను జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు, స్థానిక మంగళ రోడ్డు ఆర్ టి ఓ ఆఫీస్ సమీపంలో ఉన్న ఆశా కన్వెన్షన్ హాల్ లో మరల ఆత్మీయ గౌరవ సభను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రం మరణాల నుంచి జేఏసీ నాయకులు పాల్గొంటారు. ప్రతి పల్లె నుంచి భారీగా మారాలందరూ తరలిరావాలని అలాగే మానవ సత్తాను చాటేందుకు అఖిలపక్ష మేధావులు విద్యార్థులు మహిళలు అందరూ ఐక్యం కండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో మాలల ఆత్మీయ గౌరవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో మల్లారపు మధు, తాళ్లపాక దాము,దుర్గని జయరాం, యనమల రాజేంద్ర ,అశోక రత్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుల మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్

**ఆలేరు, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం ఆలేరు నాలుగో వార్డ్ కు చెందిన సత్తయ్య గౌడ్ మొరిగాడి పరుశరాములు గౌడ్ రాయగిరిలో ఒక వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా జాతీయ రహదారి బాబుపేట స్టేజి దగ్గర తిరుగుతుండగా వెనుక నుంచి వస్తున్న కారు తీవ్రంగా ఢీ కొట్టింది. ఈ సందర్భంగా ఆయన గీత కార్మికులు మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరుగుల ఉపేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో కొవ్వొత్తుల ర్యాలీ



**హబ్సిగూడ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పహల్గామ్ ఘటన వ్యతిరేకంగా మౌనం పాటించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రదాడిని వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలని గురువారం హబ్సిగూడ ఎన్జీఆర్ఐ కెప్టెన్ వీర రాజరెడ్డి విగ్రహం నుంచి హబ్సిగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ హబ్సిగూడా డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న , డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, రాజు నాయక్, షేక్ షబ్బీర్, మల్లు నాయక్,సాయి కిరణ్, జావేద్, లింగంనాయక్, బాబు, మహేందర్, సాయి, టీంకు, ఖలీల్, అస్లాం,అఖిల్, వినోద్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.




ఉప్పల్ డివిజన్ లో డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి కాశ్మీర్లో ని పహాల్గాం లో జరిగిన ఉగ్రదానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉప్పల్ లో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న ఏదైతే పహాల్గాన్ విహార యాత్రకు వెళ్లిన భారతీయులు గాని విదేశీయులు గాని అక్కడికి వెళ్ళినప్పుడు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వచ్చేసి విచక్షణ రైతంగా పర్యటకులపై కాల్పులు జరపడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

*-ఉప్పల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):*

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు




**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది.

## జనసేన కన్నీటి నివాళి



**తిరుపతి, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి రెండవరోజు సంతాప సూచకగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయం నందు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు జనసైనికులు దీక్షలో పాల్గొన్నారు.



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్,భవానీ ప్రసాద్ లు గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఈనెల 27వ వరంగల్ లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పేర్కొన్నారు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):*



మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో వరిలో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. యాకసిరి రవి వారి రబీ వరి పోలంలో 5 ఐ 5 చ. మీ విస్తీర్ణంలో తడిదాన్యం బరువు 14- 220 కిలో గ్రాముగా నమోదు అయింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య ,గ్రామ వ్యవసాయ సహాయకులు అయ్యప్ప, 'పంటలు బీమా ప్రతినిధి గోపి తదితరులు పాల్గొన్నారు.

– బెల్లంకొండ ఏప్రిల్ 24 (నిఘా న్యూస్)

## ఎంజీఎం ఆసుపత్రిలో డాక్టర్ల దౌర్జన్యం

### జర్నలిస్టుల ఫోన్ లాక్కున్న ఘటనపై జర్నలిస్టుల నిరసన

**వరంగల్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో డాక్టర్ల అత్యుత్సాహం దౌర్జన్యంగా మారింది. ఆసుపత్రిలో కవరేజ్ కోసం వచ్చిన రిపోర్టర్ ఫోన్ లాక్కుని ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అంటూ వైద్యులు బెదిరించిన ఘటన కలకలం రేపుతోంది ఈ ఘటనపై ఆసుపత్రి ఆర్ఎమ్ఒ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. జర్నలిస్టుల పట్ల డాక్టర్ల తీరును తీవ్రంగా ఖండించిన మీడియా వర్గాలు, ఇది వృత్తి స్వేచ్ఛపై దాడి అని విమర్శించాయి. బాధ్యతలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంజీఎం సూపరిండెంట్ విషయాన్ని గమనించకపోవడంతో, ఆసుపత్రి ముందు జర్నలిస్టులు ధర్నాకు దిగారు. వైద్యులు తమ పని నిజాయితీగా చేస్తే, రిపోర్టర్ల ఫోన్లను ఎందుకు లాక్కుంటారు అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. ఆసుపత్రిని తమ సొంత జాగీర్‌గా భావిస్తూ, ఎవరికీ భయపడకుండా జర్నలిస్టులను బెదిరించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సూపరిండెంట్ డ్యూటీకి గైర్హాజరై వ్యక్తిగత క్లినిక్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారన్న ఆరోపణలతో ఆసుపత్రి వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై బాధ్యత వహించే అధికారులపై విచారణ జరిపి, ఫోన్ లాక్కున్న వైద్యులపై కేసు నమోదు చేయాలని మీడియా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆసుపత్రిలో భద్రత పేరుతో సాధారణ ప్రజలను భయపెట్టే విధంగా ప్రవర్తిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వ్యవహారం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## జైళ్లలో సంస్కరణలు, పునరావాస చర్యలు చేపట్టాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** జైళ్లలో సంస్కరణలు, పునరావాసం చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక విజ్ఞప్తి చేసింది. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, తెలంగాణ జైళ్ల మాజీ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్) వి.కె.సింగ్ మాట్లాడుతూ జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక అయిన ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ లో జాతీయ కారాగార మహాసభలు జరిగాయని తెలిపారు. భారత దేశంలో జైళ్ల సంస్కరణలు, పునరావాసానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు జైలు, కరెక్షనల్ అధికారులు, ప్రస్తుత, రిటైర్డ్ జైళ్ల శాఖల అధిపతులు, సైకో సోషల్ వర్కర్లు, ఎన్జీవోలు, విద్యావేత్తలను ఏకతాటిపైకి తీసుకురావడానికి 60 మందికి పైగా నిపుణుల మద్దతుతో ఈ మహా సభలు జరిగాయన్నారు. జైళ్ల శాఖలో వివిధ రాష్ట్రాల్లో 30 శాతం నుంచి 50 శాతం వరకు ఉన్న ఖాళీలు భర్తీ చేయాలన్నారు. జైళ్లలో సంస్కరణలు, పునరావాసం చేపట్టడానికి కరెక్షనల్ సిబ్బంది కొరతను తీర్చాలన్నారు. జైలు సిబ్బంది, ఖైదీల పేలవమైన పని, జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని అన్నారు. మానసిక, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. జైళ్లలో మహిళలు, పిల్లలు, బయట కుటుంబ సభ్యుల పరిస్థితులు దాయనీయంగా ఉన్నాయన్నారు. జైలు సిబ్బందికి విద్య, నైపుణ్య శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలపై ఇందులో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎ.నర్సింహా, వినోద లక్ష్మీ, ఎల్ఎం.చౌదరి, బేరిక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### చివరి గమ్యస్థానం వరకు

# సురక్షిత ప్రయాణం

● మహిళల భద్రత ప్రాధాన్యతతో రూపుదిద్దుకుంటున్న 'ట్యూటెమ్' యాప్ ● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** హైదరాబాద్‌లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు సురక్షితమైన రవాణా వ్యవస్థ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రజల భద్రత విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు సాకారం చేసే దిశగా మెట్రో రైల్ అడుగులు ముందుకేస్తోందిని ఆయన తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్, హైదరాబాద్ పోలీస్ సహకారంతో బిట్స్ పిలానీ- హైదరాబాద్ క్యాంపస్, ఐఐటీ ఖరగ్ పూర్, ఐఐటీ బొంబాయి సంయుక్తంగా ఏడీబీ ఆర్థిక సహాయంతో ట్యూటెమ్ టెక్నాలజీస్ ఫర్ అర్బన్ ట్రాన్సిట్ టు ఎన్హాన్స్ మొబిలిటీ అండ్ సేఫ్ యాక్సెసిబిలిటీ అనే ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసారు. యాప్ రూపంలో ఇది త్వరలో హైదరాబాద్ ప్రజలకు అందుబాటులోకి రాబోతుంది. ఈ సందర్భంగా బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో గురువారం జరిగిన యూజర్ వర్క్ షాప్ లో మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు జటిలమవుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రజా రవాణా వ్యవస్థ మాత్రమే పరిష్కారమని అన్నారు. మెట్రోలో ప్రయాణించే వారు ముఖ్యంగా మహిళలు తమ చిట్టచివరి గమ్యస్థానానికి భద్రంగా చేరడానికి ట్యూటెమ్ యాప్ ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. తమ ఇళ్ల నుండి గమ్యస్థానాల వరకు రాకపోకలు సాగించే ప్రక్రియలో ప్రయాణ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనేక సౌకర్యాలు ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో పొందుపరిచామని ఆయన తెలిపారు. ఈ యాప్ లో డ్రైవర్ యాప్, యూజర్ యాప్ అని రెండు భాగాలు ఉంటాయని, దీనిలో ప్రయాణీకులను, ముఖ్యంగా మహిళా ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చే అన్ని జాగ్రత్తలు పొందుపరచబడ్డాయని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు. ప్రయాణంలో సింహభాగం మెట్రో రైల్ ద్వారా జరిగితే మెట్రో రైల్ ప్రయాణానికి ముందు, తర్వాత ఇంటి వద్ద నుండి చివరి గమ్యస్థానం వరకు కాలినడకన, ద్విచక్ర వాహనంపై కానీ కారు లేదా బస్సు లేదా ఆటో ద్వారా జరిగే ప్రయాణాన్ని కూడా కవర్ చేస్తూ ఈ యాప్ రూపొందించబడిందని ఆయన చెప్పారు. ఒక వేళ దారిలో ఎక్కడైనా మహిళా ప్రయాణీకులకు అభద్రతా భావం ఏర్పడితే వారు వెంటనే పోలీస్ కంట్రోల్ సెంటర్ ని, వారి ఇంటి వారిని, బంధువులను అప్రమత్తం చేసేలా సౌకర్యం ఉందని ఆయన తెలిపారు.

సామాజిక ఆర్థిక సమస్యలకు ఇంజనీరింగ్, సాంకేతికతలు పరిష్కారం చూపాలన్నది తమ అభిమతమని, అందుకు తగ్గట్టుగా కొత్త ఆవిష్కరణలకు తాము ఎప్పుడు ముందుంటామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రోజూ దాదాపు అయిదు లక్షల మందిని తమ గమ్యస్థానాలకు చేరుస్తున్న మెట్రో గడచిన ఏడేళ్లుగా నగరానికి పర్యావరణ హితమైన ప్రయాణ సౌకర్యాలను అందిస్తోందని తెలిపారు. ప్రయాణీకులు ఆఫీస్ లు, విద్యాసంస్థలు, తమ ఇళ్లకు సురక్షితంగా చేర్చేలా ఇప్పటికే వివిధ సంస్థలతో సంయుక్తంగా పలు సేవలు అందిస్తున్నామని, ఇప్పుడు 'ట్యూటెమ్' మరింత కొత్త అనుభవాన్ని అందించడానికి త్వరలో అందుబాటులోకి రాబోతోందని మెట్రో ఎండీ వెల్లడించారు. బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రామ్ గోపాల్ రావు మాట్లాడుతూ అర్థరాత్రి సమయాల్లో కూడా మహిళలు సురక్షితంగా తమ గమ్యాలకు చేరడానికి ఈ 'ట్యూటెమ్' యాప్ లో పలు సౌకర్యాలు పొందుపరిచామని అన్నారు. ఇది రాబోయే రోజుల్లో హైదరాబాద్ తో పాటు దేశంలో ఇతర నగరాలకు కూడా విస్తరించేలా తమ సంస్థ సాంకేతిక నిపుణులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఏడీబీ ప్రతినిధి కుమారి జోసెఫిన్ ఎక్వినో, బిట్స్ పిలానీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమ్యో ముఖర్జీ, ఐఐటీ బొంబాయికి చెందిన ప్రొఫెసర్ అవిజిత్ మాజీ, బిట్స్ పిలానీ ప్రొఫెసర్ ప్రశాంత్ సాహు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- వనరులను కార్పోరేట్లకు దోచిపెట్టేందుకు కుట్ర
- కర్రెగుటలలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలి
- ఆదివాసీల హననానికి ముగింపు పలకాలి
- ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్



హనుమకొండ, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, అమాయకపు ఆదివాసీల ప్రాణాలను కాపాడాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ, చత్తీస్ ఘఢ్ తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకపు గిరిజనులను, మావోయిస్టులను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ వారితో చర్చలు జరపకుండా కర్రెగుట్టల ప్రాంతాలలో కేంద్ర బలగాలు మోహరించడంవలన ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలతో భయాందోళనలతో బతుకుతున్నారని అన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమైనప్పుడు వారితో ఎందుకు చర్చలు జరపడం లేదని గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎన్టీ రామారావు, మర్రి చెన్నారెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డిలు చర్చలు జరిపిన విషయాన్ని వారు ప్రస్తావించారు. సహజ వనరులను కార్పోరేటర్ శక్తులకు దారతత్వం చేయడం కోసమే ఆపరేషన్ కాగార్ ను చేపట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, ప్రజా సంఘాల నాయకులు మిరియాల కుమార్, మంద రవి, వట్టం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలన అస్తవ్యస్తం

### సీపీఎం మాజీ పార్లమెంట్ సభ్యులు పి. మధు




**తిరుపతి, ఏప్రిల్ 24(నిఘా న్యూస్):** మరో మాసం గడిస్తే ఏడాది పూర్తి చేసుకోనున్న కూటమి పాలన అస్తవ్యస్తంగా తయారైందని అవినీతి, అశ్రితపక్ష పాతం రాజ్యమేలుతున్నాయని సీపీఎం సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం నేతలు వందవాసి నాగరాజు, కందారపు మురళీతో పాటు కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపిస్తోందన్నారు. ఇసుక మద్యం, మైనింగ్, విద్యుత్ తదితర రంగాలలో అవినీతి దందాలు పెరిగిపోయాయని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువైయ్యారని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిపోయిందని పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. ఇక కేంద్ర ప్రభుత్వ పనితీరు ఆందోళన కరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీర్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## లంచం అడిగినోళ్ల వీపు సాపు చేయండి

### భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్



**డోర్నకల్, ఏప్రిల్ 24 (నిజా న్యూస్):** భూ భారతి చట్టం ద్వారా గతంలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం మార్గం ఏర్పడుతుందిని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు. గురువారం డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ శివారు విజయ గార్డెన్ లో డోర్నకల్ తహసీల్దార్ కృష్ణవేణి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, అద్వైత్ సింగ్ కుమార్ ఆర్డీవో, రెవిన్యూ డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, మాట్లాడుతూ భూ సమస్యలతో బాధపడే వారంతా భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లులో లబ్ధిదారులకు విడుదలవారీగా డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారుల దగ్గర నుండి నాయకులు, అదికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వీపు సాపు చేయండి అన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పంది కొక్కులుగా మేక్కి వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రథోత్సవ సభ పెట్టి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు చేసే సేవను బట్టి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని కోరారు.

### మిషన్ మోడ్‌లో..

# భూ సమస్యల పరిష్కారం

### భూ భారతిపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చిట్టెం, కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్)** ధరణితో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజక వర్గంలోని ఉట్కూర్, నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్ ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్ లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త చట్టంలో 4,5,6,సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామా ల పరిష్కారానికి కూడా కొత్త చట్టం లో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహాసిల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు. ధరణి చట్టంతో గత ప్రభుత్వం రైతులను తికమక పెట్టిందని, రైతుకు భూమికి ఉన్న బంధాన్ని తెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న భూ సమస్యలకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తహాసిల్దార్ స్థాయిలోనే చాలా సమస్యలకి పరిష్కారం లభిస్తుందని చెప్పారు. భూ భారతి చారిత్రాత్మక చట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు రైతులందరూ తెలుసుకుని తహాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి తమ సమస్యలను ఆయా సెక్షన్ల కింద చేయాలని అధికారులను అడగాలని, మన సమస్యలకు అధికారులు నెల రోజుల్లోపు పరిష్కారం చూపకపోతే నెల తరవాత ఆటోమేటిక్ గా పోర్టల్ లో సమస్య పరిస్కరించబడుతుందని తెలిపారు. రైతు జీవితం భూమితో, పాస్ బుక్‌తో ముడి పడి ఉంటుందన్నారు. కానీ ధరణితో పార్ట్ బి పేరిట రైతుకు, పాస్ బుక్ మధ్య ఉన్న బంధాన్ని తెంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి భూతం హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాలకే కాదు నర్వ మండలానికి కూడా పట్టిందని ఎద్దేవా చేశారు. నర్వ మండలంలో ఎన్నో కుటుంబాలలో శుభ కార్యాలు ధరణి వల్ల నిలిచి పోయాయని అసహనం వ్యక్తం చేశారు. రైతులు కొత్త చట్టంలోని సెక్షన్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇకపై భూ సమస్యలతో ఏ రైతు కూడా ఇబ్బంది పడటానికి అవకాశమే లేకుండా సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే నర్వ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి రహదారి సౌకర్యం కల్పించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు సదస్సులో బీసీ కాలనీ మహిళలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాగా నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు, రైతులు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా సదస్సులలో ఊట్కూరు, నర్వ మండలాల తహాసిల్దార్లు చింత రవి, మల్లారెడ్డి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల వ్యవసాయాధికారి అఖిల, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com